**చదువు, సంపాదన పుష్కలంగా ఉన్నా మనిషికి తృప్తి లేదు. స్త్రీ పురుషుల పరస్పరావసరాలు, ఆకర్షణలు ఉన్నంతకాలంఇష్టాలతోనో, అనిష్టాలతోనో చేరువవుతుంటారు. నిష్ఠురాలాడుకున్నా, నిగ్రహించుకోలేక, ఒకరి హృదయాన్ని ఒకరు దోచుకోవడం జరుగుతుంది.**

# వైడోంట్యూ మేరీమీ?

## భమిడిపాటి రామగోపాలం

"వైడోంట్యూ మేరీ మీ, సుబ్రావ్?" అని మాట ఇరవై ఒకటోసారి కూడా అతితియ్యగా అడిగింది కమ్లామేనోన్.

అదెందుకో వెగటుగా వినిపించింది సుబ్బారావుకి. ఇంటిదగ్గిరి నుంచి వచ్చిన ఉత్తరం ఠపీమని నేలకేసి కొట్టాడు.

'ఆ విసుగు నా మీద కాదులే, నాకు తెలుసు'నన్నట్టుగా కమ్లామేనోన్ ఒళ్లంతా కదుపుతూ గుమగుమమని నవ్వుకుంది. ఆ క్షణంలో సుబ్బారావు మీదా ఆ బాధ్యత పడ్డాది.

తను ఉత్తరం నేలకేసి కొట్టడం ఆమె మీద విసుక్కోవడం అనుకుంటుందేమోనని చిరునవ్వు పోసుకొని, "ప్లీజ్, ఒక్క నిముషం కూచో. రేడియో పెట్టుకో కావాలంటే!" అని చెప్పేసి లోపలకి వెళ్లాడు.

బాగానే ఉంటుంది కమ్లా మేనోన్... మలయాళది... "ఆడదీ, మలయాళదీ బహుకళలు తెలిసిన జాణదీ!"... కట్టినట్టు కట్టు కట్టకుండా, పెట్టినట్లు బొట్లు పెట్టకుండా, చుట్టినట్టు జుట్టు ముడి చుట్టకుండా ఆఖరికి అల్లరేనా సరే, చేసిన పద్ధతిలో రెండోమాటు చెయ్యకుండా చలాకీగా తిరిగేస్తూ ఉంటుంది.

"వై డోంట్యూ మేరీ మీ-వై డోంట్యూ మేరీ మీ?"

అమ్మబాబోయ్!

క్రమంగా ఈమధ్య "నన్నే పెళ్లాడవోయ్, నరసింహా!" అని పాడినట్టు దండయాత్ర ప్రారంభించినా, మొదట్లో "వాట్ సుబ్రావ్, యువార్ ట్వెంటీ నైన్-వై డోంట్యూ మేరీ సమ్బడీ!" అనే అడిగేది.

ఇరవై తొమ్మిదేళ్లు మీదపడ్డ ప్రతి మొగాణ్నీ, "నువ్వింకా పెళ్లాడవేమోయ్?" అని నిలదీసి అడిగేసే అంతంతలేసి ఆడవాళ్లు కలకత్తాలోనే కాదు, కాకినాడలోనూ కావలసినంతమంది కనబడతారు.

అయితే ఆ ప్రశ్న అందమైన భూమికతో ముస్తాబై వస్తుంది. ఇంత చేదుండదు. ఉగాది పచ్చడిలో ఉన్నట్టు తగుమాత్రం వగరూ తీపీ కూడా ఉంటాయి. అందులోనించి తగిన సరసోక్తి పుడుతుంది. 'అయ్యో, ఇప్పటిదాకా పెళ్లి చేసుకోకుండా, పెళ్లి కాకుండా ఉండిపోయానే!' అన్న దుఃఖం, విసుగూ, బెంగా మరిచిపోవడానికీ అందులో చిన్నచిన్న హోమియోపతీ మాత్రలంతేసి హాస్యం డోసులుంటాయి. కానీ ఈ మలయాళది బేకర్ అండ్ బేకర్ కంపెనీ వారి అసిస్టెంటు సెక్రటరీ కాలికట్లో పుట్టి కలకత్తాలో పెరిగిపోతున్న ఈ కమ్లామేనోన్ మాటలకి కాకినాడ కలకంఠుల మాటల్లోని కమ్మదనం ఎలా వస్తుంది! రెండేళ్ల కిందట ఆమె నోటంట ఆ ప్రశ్న ఎంత వెగటు కలిగించిందో ఇప్పుడూ అంత వెగటూ కలిగిస్తూంది. ఆ మాట దానితో చెప్పేస్తే బావుణ్ణనిపిస్తుంది. కానీ...

(ఈ కథను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక 23.10.1968 సంచికలో ప్రచురించాము)

ప్రెషర్ స్టవ్ వెలిగించి నీళ్లు పడేశాడు సుబ్బారావు. కాళ్లూ చేతులూ కడిగేసుకుని మళ్లీ గదిలోకి వచ్చేటప్పటికి కమ్లామేనోన్ చక్కగా మంచంమీద తలగడా నిలువుగా పెట్టుకుని సుఖంగా పడుకుని న్యూస్ పేపరు చదువుకుంటున్నాది. తన అలికిడి కాగానే "ప్లీజ్ ఐ డోంట్ వాంట్ దట్ రెచ్చెడ్ టీ, మిస్టర్ సుబ్రావ్!" అన్నాది ముద్దుగా.

కమ్లామేనోన్ ముద్దుగా మాట్లాడినా కూడా సుబ్బారావుకి ఎబ్బెట్టుగా వినిపిస్తుంది.

"సుబ్రావ్" అంటుంది.

"సుబ్బారావూ!" అనమంటాడు.

"బ్రావ్!" అంటూంది, అతను నోరు మూసుకుని నమస్కారం పెట్టేస్తాడు. తనని "కమలామీననూ" అనద్దు, "కమ్లామేనోన్" అనమంటుంది. "కమ్లా" అనమంటుంది. ఆట్టే మాటాడితే "కొమ్లా" అనమంటుంది కూడానూ.

"నేనేమీ చిన్నపిల్లవాణ్ణి కాదు, కమ్లా, ఏమిటా ముద్దు పేర్లు పెట్టి పిలవడాలు!" అన్నాడతనోసారి.

"ముప్ఫయ్యేళ్లు నెత్తిమీదికి వచ్చి ఐదడుగుల తొమ్మిదంగుళాలు పొడుగూ, పద్దెనిమిదించీల వెడల్పూ కలిగి నెలకి ఎనిమిది వందలు జీతం తెస్తున్న నిన్ను చూసి చిన్నపిల్ల డనుకుందికి నేనేమైనా పూతననుకున్నావుటయ్యా!" అంది.

"టీ కాదు, కాఫీయే పెట్టుకుందాం!" అన్నాడు సుబ్బారావు.

"ఖాఫీయ్యే పెట్టూకుందాం!" అని వెక్కిరించి మళ్లీ ఒళ్లంతా కదుపుకుంటూ గుమగుమమని నవ్వుకుంది కమ్లా.

"నీకెన్నిసార్లు చెప్పాలి రోడ్లన్నీ తిరిగి వచ్చిన కాళ్లతోటి మంచమెక్కి కూచోవద్దే, తల్లీ అని!" అని మనసులోనే అనుకున్నాడు సుబ్బారావు. మర్యాదగా దగ్గరికి వెళ్లి, "ప్లీజ్, ఒక్కసారి లే,


దువ్వటీ మార్చుద్దామనుకున్నాను కానీ బద్ధకించేశాను నిన్నటినించీనూ. ఏముంది బ్రహ్మచారి జీవితం!" అని ముక్కలు ముక్కలు చేసి అన్నాడు నవ్వుతూ.

"హ్హ హ్హ హ్హా! ది క్వెశ్చన్ అండ్ ది ఆన్సర్!" అంటూ మళ్లీ నవ్వింది కమ్లా.

ఇదింతే!

దీని దృష్టి నా మీదెప్పుడు పడ్డాదో అప్పుడే నా పని అయిపోయింది అని నిరుత్సాహపడ్డాడు తను. మొట్టమొదటిసారి ఈమెని నారాయణగోస్వామి ఇంట్రడ్యూస్ చేసినప్పుడు అసిస్టెంటు సెక్రటరీ కదా, బొత్తిగా క్లర్కో టైపిస్టో కాదు కదా, మాట్లాడితే తప్పేమిటని తనే చొరవగా ఉన్నాడు. అదే ఆకర్షణకి పూనుకొన్నట్లయింది. రోజూ కలుసుకోవడం, మాట్లాడుకోవడం అలవాటయ్యేసరికి ఆమె రెండు మూడు రోజులు కనబడీ మాట్లాడలేకపోతే గిలగిల్లాడిపోయాడు. ఆ రోజు రాత్రి సెకండ్ షో సినిమానించి టాక్సీ దొరక్క అవస్థపడుతున్న ఆమెని తను దయతలచి తన టాక్సీలో డ్రాప్ చెయ్యకపోతే ఈ కథ ఇంత దూరం రాకనేపోను. నాలుగోరోజు నుంచి "పోవోయ్, నీ సెక్షన్ వేరూ, నాది వేరూ!" అని వేరుగానే ఉండిపోయేవాడు.

ఇప్పుడు ఎన్ని అలవాటైపోయాయుని! ఇళ్లకి పిల్చుకోడాలూ, కాఫీలివ్వడాలూ, అందరికీ ఇంట్రడ్యూస్ చేసుకోడాలూ, పబ్లిసిటీ కాంపైన్‌లా కలిసి తిరగడాలూ, చివరికి రాత్రి అయిపోతే ఒకళ్లనొకళ్లు ఇళ్లకి దిగబెట్టుకోడాలూనూ!



ఇంతవరకూ వచ్చింది కదా, ఇది ఇంకెంతవరకూ రాకపోతుందా అని కమ్లామేనోన్ అంచనా... ఏమిటో...

"ఉత్తరం ఎవర్రాశారు, సుబ్రావ్?" అని కట్టుకున్న పెళ్లాంకంటే చొరవగా అడిగేసింది కమ్లామేనోన్, కాఫీ సుతారంగా సిప్ చేస్తూ.

"ఎవరోలే ...!"

'మా అమ్మా, నాన్న ఉత్తరం రాశారు. అందులో నేననుకున్నది ఏమీ లేదు' అన్న ఆశాభంగాన్ని మొహంలో తెలియనివ్వకుండా చెయ్యాలని సుబ్బారావు పడ్డ తాపత్రయం అంతా వృథా అయిపోయింది.

"డబ్బు పంపమని రాస్తే నీకింత్త కోపంరాదే!"

క్రమంగా ఈ కమ్లామేనోన్ తన సొంత సమస్యలన్నింట్లోనూ దూరిపోతున్నాది. డబ్బు పంపమని రాస్తే కోపం రాదని తెలిసిపోయింది. దీనికన్నీ తెలిసిపోతున్నాయి.

అవును, అక్కణ్నించి వచ్చే ఉత్తరాలు కూడా అలాగే ఉంటాయి... నెల మధ్యని అసలు ఉత్తరాలే రావు. నెలాఖర్నే వస్తాయి. ఇక రెండు మూడు రోజుల్లో జీతాలు అందుతాయనగా వస్తుంది ఉత్తరం.

అలాంటి ఉత్తరాలు నలభైకి దాటివచ్చాయి ఇక్కడికి. అవన్నీ ఒక్కలాగే ఉంటాయి. వాట్లో సంగతులన్నీ మూసపోసిన సీసపుదిమ్మల్లా ఒకటిగానే ఉంటాయి.

నెలాఖర్ని ఇంటిదగ్గనుంచి ఉత్తరం వచ్చిందంటే అది విప్పి చూసుకోవడం అనవసరం అని చెప్పొచ్చు. అసలు కొన్ని ఉత్తరాలు విప్పేవి రానే రావు. కార్డులే వస్తాయి.

"కార్డులు రాయకండి, నాన్నా!" అంటే "పిచ్చివాడా! ఇక్కడ తెలుగు వచ్చిన వాళ్ల కంటబడకుండా ఎర్ర డబ్బీలో స్వయంగా నేనే వేస్తున్నాను కదురా! అక్కడ అంతమంది బెంగాలీవాళ్ల మధ్య నీ ఉత్తరం ఎవడిక్కావాలిరా! అంచేత కార్డే మంచిదిరా. ఆ మాత్రం దానికి కవరు కూడా ఎందుకు అదో దండుగ! అందులో ఏముంటుందోనని ఎవరైనా చింపి చూస్తారు కూడానూ!" అని పొదుపు ఉద్యమం ఏజెంటులాగ మాట్లాడతాడు.

"ఇంతకీ అందులో ఏమంత రహస్యమైన భోగట్టాలుంటాయి గనక!" అంటాడు.

అవును, రహస్యాలుండవు.

అసలేమీ ఉండవు వాటిల్లో.

## అంతిస్తేనే చేస్తా!

విలన్ వేషాలు వేసుకుంటూ కాలం వెళ్లబుచ్చుతున్న శ్రీహరి 'పోలీస్' సినిమాతో అమాంతం హీరోగా మారి పోయాడు. దాని తరువాత 'దేవా', 'సాంబయ్య' చిత్రాలుకూడా హిట్ అవడంతో శ్రీహరి ఒక్కసారిగా తన రెమ్యూనరేషన్‌ని పాతికలక్షలకు పెంచేశాట్ట.



తనను 'పోలీస్' సినిమాతో హీరోగా మార్చిన నిర్మాత కె. మహేంద్రని కూడా ఇప్పుడు డేట్స్ కావాలంటే పాతికలక్షలు ముట్టజెప్పాల్సిందే అంటున్నాట్ట. శ్రీహరికి సినిమా వాతావరణం బాగా ఒంటబట్టి నట్టే ఉంది కదూ!

-వి.

అంతా బాగున్నాం అని మొదలుపెట్టి ఎవరూ కులాసాగా లేం అన్నట్టు తేలుస్తారు ఆఖరికి. "నా ఒంట్లో ఈమధ్య అంత ఇదిగా ఉండడంలేదు, దగ్గు తెరలుతెరలుగా వస్తున్నాది. మీ అమ్మకి బ్లడ్‌ప్రెషరు ఎటాక్ ఈ నెల్లో రెండుసార్లు వచ్చింది. చిన్నిగాడు మొన్న ఫుట్‌బాలాడుతూ పడ్డాడు. మోచేతి ముణుకుమీద చెక్కుకుని పెద్ద పుండు అయిపోయింది. చెల్లెళ్లిద్దరికీ పెళ్లి సంబంధాలు చూస్తూనే ఉన్నాం. ఈ నెల్లో ముగ్గురు పెళ్లి కొడుకులు వసంతని చూడ్డానికి వచ్చారు. ముగ్గురికీ అది నచ్చినట్టే గానీ, అందులో ఒకరి అంతస్తుకేనా మనం తూగేటట్లు లేం!"... ఇలాగెలాగో ఉంటాయి ఆ క్షేమసమాచారాలు. చివరి వాక్యం మాత్రం డబ్బు ఎంత పంపాలో స్పష్టంగా రాసి ఉంటుంది. ఎంత వేగిరం పంపితే అంత మంచిదని ప్రాధేయపూర్వకంగా ఆజ్ఞాపిస్తారు.

ఇరవై ఆరోయేట ఈ కలకత్తాలో అడుగుపెట్టాడు తను, ఈ ఉద్యోగం కోసం. కాకినాడలో ఉన్నంతకాలం ఎక్కడా, ఆఖరికి స్టేట్ గవర్నమెంట్లో కూడా ఉద్యోగం దొరకలేదు. దొరికిఉంటే అక్కడే వాళ్లతోపాటు ఉండిపోయేవాడు. ఈ ఉత్తరాల బాధ, ఈ దిక్కుమాలినవాడిలా ఉండడం బాధ, ఈ కమ్లామేనోన్ పరామర్శల బాధ తప్పిపోయేవి. ఎక్కడో ఎవతెనో చూసి తనూ కట్టుకునేవాడు. చెల్లెళ్లకి దక్షతగా చేసేవాడు కూడానూ.

ఇప్పటినుంచీ తొందరేమిటని అప్పటివరకూ తనే నిర్లక్ష్యం చేశాడు పెళ్లి సంగతి.

ఇప్పుడు సంగతంతా వేరుగా ఉంది.

ఇప్పుడు తనెలా ఉన్నాడో, వేళకి అన్నమేనా తింటున్నాడో లేదో, బట్టలెవరు అందిస్తున్నారో, పక్కెవరు వేస్తున్నారో, కష్టం సుఖం కలిగిన్నాడు ఎవరితో పంచుకుంటున్నాడో, అందమైన ఈ నగరంలో తిరిగినప్పుడు సుందరమైన దృశ్యం ఏదైనా కనబడి తనలో విపరీతమైన భావోద్వేగం కలిగినప్పుడు దానికి బయటికి వెళ్లే మార్గం ఎవరు చూపిస్తున్నారో ఇవేవీ తనవాళ్లు పలకరించి పరామర్శించరు. అసలు ఇంటికి వెళ్లి రెండేళ్లయింది.

నిజమే! రెండేళ్ల కిందట ఇంటికి వెళ్లినప్పుడు తల్లి నాలుగైదుసార్లు హెచ్చరించింది, "అబ్బాయీ, ఓ నెల్లాళ్లు సెలవు పొడిగించు, నాయనా! సంబంధాలు దొరుకుతాయి. నెల్లాళ్లలో ముహూర్తాలు కుదురుతాయి. ఏకంగా కోడల్ని వెంటబెట్టుకునే వెళ్లిపోదువుగాని!" అంటూనూ. తల్లి మాట నిజంగా నిజమే. కుదిరిపోయేది, జరిగిపోయేది కూడానూ.

ఆ వేళ రాత్రి సినిమాకి వెళ్లడంతో వచ్చింది పొరపాటు. మరునాడు పిఠాపురం వెళ్లి శ్రీధర్రావు చెల్లెలు పద్మజని చూడాలని, "మీ చెల్లెల్ని నా కిచ్చి పెళ్లి చెయ్యావోయ్!" అని శ్రీధర్రావు నడగాలని, "నన్ను చేసుకో, పద్మజా!" అని ఆమె నడగాలని తియ్యగా రహస్యంగా ప్రోగ్రాం వేసుకున్నాడు. ఆ ఉత్సాహంలో అలా అలా నాలుగు వీధులూ తిరిగి అక్కణ్నించి సినిమాకి వెళ్తే..

తన పక్క సీట్లోనే పద్మజ! "ఎంతో సంతోషంగా ఉంది, నిన్నివాళ ఇక్కడ చూసినందుకు!" అని పలకరించింది. తనకి కూడా ఆ నిముషంలో సగంసేపూ అలాగే అనిపించింది. తరువాతి వాక్యంలో అగ్నిపర్వతాలు పేలి లావా నెత్తిమీద ప్రవహించింది. "ఇటు చూశావా, ఈయన విద్యాసాగర్, ఎం.ఏ. ఇక్కడే లెక్చరర్. మా శ్రీవారు! మా స్నేహం వయస్సు ఇవాళ్టికి నలభై ఒకటోరోజు. మీ రిద్దరూ కలుసుకోండి!" అంటూ అందంగా నిండుగా నవ్వి ఇద్దరి చేతులూ కలిపింది. నలభై ఒకటో రోజుకే రోజులు లెక్కపెట్టడందాకా వచ్చిందా అన్న జోకు తన నోట్లోనుంచి ఇంకా ఇవతలికి రాలేదు. తెల్లటి సినిమాస్కోపు తెర నల్లగా, పైన కంఫర్టబుల్‌గా వెలుగుతున్న డిమ్ లైటు నల్లగా, పక్కన

కూర్చుని అందంగా నవ్వుతున్న పద్మజ పలువరుస నల్లగా, అంతులేని భవిష్యత్తంతా నల్లగా తనని చూసి వెక్కిరిస్తున్నట్టయింది. ఈ అపశ్రుతికి విరుగుడేమిటో చెప్పిన అర్థం కాలేదు. అంతే. ఇంక పిఠాపురం లేదు, పిల్లలమర్రీ లేదు. మరునాడే మెడ్రాస్ మెయిల్ ఎక్కేశాడు తను.

తనని ఇప్పుడు కమ్లామేనోన్ తప్ప ఎవరూ అడగరు, "వై డోంట్యూ మేరీ ఎ బ్యూటిఫుల్ లేడీ?" అని. ఈ కమ్లా మేనోన్-ఇది నవ్వుతుంది, పలకరిస్తుంది, హాస్యమాడుతుంది... బజార్లకీ, బట్టలకొట్లకీ, సినీమాలకీ, చిల్లర షికార్లకీ వస్తుంది. కానీ దీనిలో ఏమైనా శృంగారం, సౌకుమార్యం ఉన్నాయా? ఇది వంట వండగలదా? పప్పు తిమ్మక్కలా మంచంమీద బాసింపట్టు వేసుక్కూచుని తను కాఫీ చేసి ఇస్తే సుతారంగా సగందాకా తాగగలదు. ఆ మిగిలిన సగం ఎత్తి తాగడానికీ, కప్పు కడిగి అక్కడ పెట్టడానికి కూడా బద్ధకమే. పువ్వులు కొని ఇచ్చాడు తను, ఓసారి, "అబ్బా! నాకివి ముడుచుకోడానికి బద్ధకం! నువ్వే పెట్టు, బాబూ!" అని ఒయ్యారం కురిసింది. అందులో శృంగారం కనబడాలంటే చాలా కాండెసెన్షన్ అవసరం అనిపించింది.

న్యూస్ పేపరు చదువుతూ, కాఫీ తాగుతూ ఉన్న కమ్లామేనోన్ హఠాత్తుగా రెండూ ఆపేసి లేచి కూర్చుంది. ఒక ఎడ్వర్టైజ్‌మెంట్ మీద వేలు పెట్టి, "దీనికి నేను ఎప్లయ్ చేస్తాను!" అన్నది. గబగబా పెన్నూ, నోట్‌బుక్కూ తీసుకుంది. ఆ వివరాలన్నీ రాసేసుకుంది. మరోసారి రాసిందీ, పేపర్లో ఉన్నదీ తైఫారు వేసి చూసుకుని పేపర్లో రెండుసార్లు టిక్ కొట్టింది.

'దొంగముండ! దీనికింకా ఆశ తీర్లేదు. బేకర్ అండ్ బేకర్ మందుల కంపెనీలో పనీపాటూ లేకుండా షోగ్గా వేనిటీ బేగ్ ఆడించుకుని ఇటూ అటూ తిరిగినందుకు నెలకి అయిదు వందలు పట్టుకుపోతున్నాది. ఇంకా మంచి ఉద్యోగం, ఇంకా ఎక్కువ జీతం సంపాదించేద్దామని కాబోలు దీని ఎత్తు!' అని విసుగ్గా అసూయగా అనుకున్నాడు సుబ్బారావు.

"సో! గుడ్ నైట్, సుబ్రావ్!" అని లేచింది కమ్లామేనోన్.

'వెళ్లు, తల్లీ! వేగిరం వెళ్లు' అని మనస్సులో అనుకుని, "నీకు వెళదామని బుద్ధిపుట్టింది. ఇంక నేనాగమంటే మాత్రం ఆగుతావా? అదేదో ఉద్యోగానిక్కూడా అప్లయ్ చేస్తున్నావు. అదొస్తే మా కంపెనీకే గుడ్ బై కొట్టేసి వెళ్లిపోతావు!" అన్నాడు సుబ్బారావు.

లేచి నిలబడుతూ గుమగుమమని నవ్వుకుంది కమ్లామేనోన్. ఒళ్లంతా కదుపుతూ అలా నవ్వుతూఉంటే కొంచెం చిరాగ్గానే ఉంటుంది గానీ, అప్పుడప్పుడూ ఆ నవ్వులో కమ్లామేనోన్ని చూడాలనే ఉంటుంది సుబ్బారావుకి.

"ఆ ఎడ్వర్టయిజ్‌మెంటు నువ్వోసారి చూడు. అది నా ఒక్కదానికే కాదు!" అని చిలిపిగా నవ్వుకూంటూ గది దాటి వెళ్లిపోయింది.

యథాలాపంగా ఆ ఎడ్వర్‌టైజ్‌మెంట్ తీసి చూశాడు సుబ్బారావు, ఇది ఏ కంపెనీదయి ఉంటుందో గెస్ చేద్దామని. దొరకకుండా వేద్దామనుకుంటారు గానీ కొంచెం గట్టిగా ఆలోచిస్తే ఏ కంపెనీ వాళ్లతో తెలిసిపోతుంది. చూస్తే సరి...

లెంపకాయ కొట్టినట్టయింది హఠాత్తుగా, అది ఒక "వధువు కావలెను!" ప్రకటన.

"చక్కని రూపమూ, మంచి అలవాట్లూ, హుందా అయిన ఉద్యోగమూ గల ఒక ఇరవయ్యొనిమిదేళ్ల మలయాళీ యువకునకు కలకత్తాలో కాపరం ఉండడానికి ఇష్టపడే సౌందర్యవతి అయిన మలయాళీకన్య కావలెను. వధువుకు ఇంగ్లీషు బాగా తెలియాలి. వయస్సు ఇరవై రెండు నుండి ముప్ఫయి వరకూ ఉండవచ్చు. త్వరగా ఫొటోతోసహా దరఖాస్తు పెట్టండి!"

మళ్లీమళ్లీ చదివాడు సుబ్బారావు.

కమ్లామేనోన్ గడుసుది. తనకి కావలసిన పని మంచిగా జరక్కపోతే మాయోపాయంతోనైనా చేసేసుకుంటుంది అన్న సంగతి నిజం. దాంట్లో తనకెప్పుడూ సందేహం లేదు. కానీ ఇది ఇన్నాళ్లూ నా మీద కన్నేసిందని భ్రమపడ్డానే. పేపర్లో మలయాళీ యువకుడు-అని కనబడేసరికి నిమిషమేనా నిలబడకుండా ఎగిరిపోయిందే! దీన్ని నేనాకర్షించేననుకుని ఘోరంగా గోతిలో పడ్డానే! అని తెల్లబోయాడు సుబ్బారావు. ఓ పక్క నోటితో "వై డోంట్యూ మేరీ మీ-మీ-మీ..." అని రోజూ తనని అడుగుతూనే దాని కళ్లూ మనస్సూ మలయాళీ యువకుడి కోసం వెతుకుతున్నాయన్నమాట! ఎంత గడుసు దెంత బిరుసు దెంత జాణది!-'దీనికంతకీ కారణం నా ముభావమే. నా తరఫు నుంచి దానికి కలుగుతున్న ఆశాభంగమే. నే నెప్పటికప్పుడు దానికి ప్రసాదిస్తున్న నిరుత్సాహమే' అనుకున్నాడు మనసులో దైన్యం, పశ్చాత్తాపం నింపుకుని.

అవును, నూట ఇరవయ్యొక్కసార్లు వై డోంట్యూ మేరీ మీ-అని తెగేసి అడిగితే కనీసం ఒక్కసారైనా, కనీసం నన్ను ఆలోచించుకోనీవే అనైనా అన్నాడా? మీరు వేరూ, మేం వేరూ అనే అన్నాడు. "ఇది కాస్మాపాలిటన్ సిటీ. మనం కాస్మిక్‌యుగంలో ఉన్నాం. ఇంటర్నేషనల్ రిలేషన్స్ బలపడుతూ

ATTENTION COMPUTER & TECHNICAL INSTITUTES
FROM KASHMIR TO KANYAKUMARI
లక్షలు.. లక్షలు సంపాదించండి!!
GOVT.OF INDIA COURSES FRANCHISE OFFER
ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి మండల, జిల్లాకేంద్రాల్లోనూ.. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకూ యావద్భారత దేశంలోని పలు ముఖ్యపట్టణాల్లోనూ.. త్వరలో వేలసంఖ్యలో స్టడీసెంటర్లు ప్రారంభించబోతున్న C.Tech. ఫ్రాంఛైజ్‌సెంటర్ నిర్వహిస్తూ లక్షలాది రూపాయలు ఆర్జించండి. కేవలం 'కంప్యూటర్స్' కాకుండా 'హోటల్‌మేనేజ్‌మెంట్', 'బిజినెస్‌మేనేజ్‌మెంట్' 'ఇంజనీరింగ్' 'ఎలక్ట్రానిక్స్' 'బ్యూటీషియన్' 'పారామెడికల్' 'ఫుడ్‌టెక్నాలజీ' వంటి ప్రభుత్వగుర్తింపుగల భిన్నతరహా సర్టిఫికెట్/డిప్లొమో/పిజి డిప్లొమో/డిగ్రీ/పోస్ట్‌గ్రాడ్యుయేట్ లెవల్ టెక్నికల్‌కోర్సులన్నీ ఒకేచోట!!
తగుఆఫీస్ (ప్రిమిసెస్, 2క్లాస్‌రూమ్స్), 5నుండి10కంప్యూటర్స్, టెలిఫోన్, స్వల్ప పెట్టుబడి చాలు.. మీరు లక్షాధికారి కావడానికీ - లక్షలాది నిరుద్యోగులకు బాసటగా నిలిచి ఉద్యోగాలు అందించడానికీ!
పూర్తి ప్రాజెక్ట్ రిపోర్ట్‌కు క్రింది అడ్రస్‌కు నేడే రూ.50 ఎం.ఒ. చేయండి
C.Tech., CITY ACADEMY CAMPUS
11-4-646/2, A.C.Guards, Lakadikapool, MasabTankRd., Hyderabad - 500 004. Ph: 3308545,3313039
Fax:040-3299889. E-Mail: cityacademy@hotmail.com
All Technical Courses under one roof.
First of it's kind in the world.
C.Tech.
City Tech Studies & Services Pvt. Ltd.
JOIN DIRECTLY
Without Qualification
MA, MCom, MCA
BCA, BBA, BCom, BSc, BA
Without Entrance
MCA, MBA, BE(AllBranches), MBBS, BDS, BHMS, BAMS
BSc(Nursing), BPT, B.Pharm, MLISC, BLISC, BEd, MEd, D.Pharm, CRA, Dip.Nursing
All Management Courses & P.G. Dips.
Send Rs. 50/- for Prospectus
Recognised by AICTE CITY ACADEMY ✆ 3308545 3313039
11-4-646/2, A.C.Guards, Lakadikapool, Hyd-4.

## ఆహా...అలాగా!



ఇంతవరకూ సౌందర్యకు బాగా నచ్చిన పాటలు ఏమిటో తెలుసా? 'తమ్ముడు' సినిమాలో పాటలు ఈవిడకు బాగా నచ్చాయట. అలాగే తమ్ముడు సినిమాలో పవన్‌కళ్యాణ్ నటన ఈమెను బాగా ఆకట్టుకుందట. ఈ విషయాన్ని ఈమే చెప్పుకొచ్చింది: "ఆ సినిమాచూసి నేను పవన్‌కళ్యాణ్ అభిమానిని అయిపోయానంటే నమ్మండి" అని. చిరంజీవితో 'అన్నయ్య' సినిమాలో నటిస్తూనే, 'తమ్ముడు'ని పొగడడంలో అర్థం ఏమిటయ్యా అంటే, పవన్ ఏ రోజైనా తనను సినిమాలో బుక్ చేయకపోతాడా అనేదే కదా.

## బద్ధకిస్టు



నీలో నీకు నచ్చనిగుణం ఏంటని హీరోయిన్ మీనాని అడిగితే, "బద్ధకించడమనేది నాకు నాలో నచ్చనిగుణం. షూటింగ్ ఉన్నప్పుడు బద్ధకించను గాని, లేకపోతేమాత్రం నా అంత బద్ధకిస్టు మరొకరు ఉండరు. షూటింగు లేనిరోజు అసలు బెడ్ మీంచే దిగను. అలా నిద్రపోతూనే ఉంటాను. అప్పుడు నన్ను లేపడానికి మా అమ్మ ఎన్నో అవస్థలు పడుతుంది" అంది.

మరందుకే ఇంతలావుగా తయారవుతున్నావేమో అంటే, ముసిముసిగా నవ్వింది. -వి.

ఉంటే ఏమిటి ఈ ఇరుకు సందుల్లాంటి ఆలోచన్లు?" అని డబాయించింది. తను ఎప్పుడూ దానికి ఆశ పుట్టించలేదు. అందుకే అది ఉండిఉండి దానికి కావలసినవాణ్ణి వెతుక్కుందికి పోయింది. రేపీపాటికి వాడెవడో కనుక్కొని, వాడికి వలపన్ని సొంతం చేసుకుంటుంది. దాంట్లో సందేహం లేదు.

చేసుకుంటే చేసుకోనీ, పీడ వదిలిపోయింది అని అనుకోడానికి చాలాసేపు పట్టింది సుబ్బారావుకి. ఒక క్షణం ఇలా అనుకుంటే మరుక్షణం ఏమిటో దాన్ని చెయిజారిపోనివ్వడం పొరపాటేనేమో అని అనిపించేస్తోంది. దానిలో ఏమీలేదు గానీ ఏదో ఆకర్షణ ఉంది.

ఏమైనా సరే, ఇన్ని ఇంటర్నేషనల్ కబుర్లూ చెప్పి చివరికి అది మలయాళీవాణ్నే వెతుక్కుంటూ వెళ్లిపోయిందే! దాంట్లో తను నేర్చుకోవలసిన పాఠం ఏమీలేదా?

ఏమీ లేదా?

లేదా, అని!

సుబ్బారావు కాయితం, కలం తీశాడు. ఆంధ్రదేశంలో బాగా ప్రచారం కలిగి కలకత్తా కూడా వచ్చే ఇంగ్లీషు దినపత్రికలు మూడింటికి ప్రకటనలు వ్రాశాడు.

000

"ఏమంటున్నాడు మీ ఫ్రెండు?" అని వేళాకోళం చేశాడు సుబ్బారావు కమ్లామేనోన్‌ని.

"ఫ్రెండెవరు?" అని పేల్చింది కమ్లామేనోన్ ప్రతిధ్వని ఇచ్చినంత వేగంగా.

"అదే, ఆ ఎడ్వర్టయిజ్‌మెంట్ ప్రియుడు!"

"ప్రియుడూ లేదు, మొగుడూ లేదూ!"

"ఎవడూ లేకపోతే ఇన్నాళ్లూ నా రూమ్‌కి రాకుండా ఎలా ఊరుకుంటున్నావు? ఎటు పోతున్నావు?"

"ఓఁ!" అని మళ్లీ ఒళ్లంతా కదుపుతూ నవ్వింది కమ్లామేనోన్. "జెలసీ! దై నై మీజ్ మేన్!... వాట ఫాల్ మై డీయర్ కంట్రీ మేన్!" అని మరింతసేపు సుబ్బారావుని లక్ష్యపెట్టకుండా నవ్వుకుంది.

"ఇంటర్వ్యూకైనా రమ్మన్నాడా, పోనీ!" అని భోగట్టా చేశాడు సుబ్బారావు, వెటకారం తెలియకుండానే.

"ఆ ఇడియట్-వాడు రమ్మనడం, నేను వెళ్లడం! వాడెవడో సి.ఐ.ఏ. వాడోయ్, మిస్టర్ సుబ్రావ్!-ట్రివేండ్రమ్ జిల్లాలో అంత దౌర్భాగ్యుడు పుట్టలేదని మా డాడీ కామెంట్ చేశాడు!"

"ఓ!"

సుబ్బారావుకింకా తనివి తీరలేదు. 'శృంగభంగమైంది దొంగముండకి! దీనికింతే కావాలి!' అనుకున్నాడు. రూమ్‌కి తీసుకువెళ్లి దీనిచేత ఇంటర్నేషనల్, కాస్మాపొలిటన్, కాస్మిక్ కబుర్లు చెప్పించి, లెక్చరర్లిప్పించి, 'ఏం పిల్లా, మరి మలయాళీయువకుడు అని చదవగానే గజ్జెలగుర్రంలా పారిపోయావే!' అని వెక్కిరించాలి. అప్పుడు తన కసితీరాలి.

"మరవుతే నా రూమ్‌కి రా, పార్టీ ఇస్తాను."

"ఎందుకు పార్టీ?"

"ఇంకా నయం! గుండం గడిచినందుకు నువ్వియ్యవలసింది పార్టీ, పద, పద!" ఎప్పుడో గాని చెయ్యని పని; నడుంమీద చెయ్యేసి లాక్కుపోయాడు.

తిన్నగా లోపలికి వెళ్లిపోయి స్టవ్ వెలిగించి నీళ్లు పెట్టి ఇవతలికి వచ్చాడు సుబ్బారావు.

నిలబడి ఉండే స్లిట్‌లోంచి వడ్డ పెద్ద కవరుని అటూఇటూ తిప్పి తనిఖీ చేస్తోంది కమ్లామేనోన్.

"ఏమిటది?" అన్నాడు సుబ్బారావు హుషారుగా.

"చూడు!" అన్నట్టు కళ్లలో మెరుగు పెట్టుకుని చేతికందించింది.

అది ఒక దినపత్రికవాళ్లు పంపిన కవరు. పైన వ్రాసి ఉంది ; ఫలానా ఎడ్వర్‌టైజ్‌మెంటు నెంబరుకి జవాబుగా వచ్చిన మెయిల్. ఫలానా పత్రికవారి అభినందనలతో.

దొంగతనంగా కమ్లామేనోన్ వైపు చూశాడు సుబ్బారావు.

దొంగతనం ఎప్పుడో పసికట్టేసింది కమ్లామేనోన్.

కళ్లల్లో చిరునవ్వు నోటిమీదికి రాకుండా జాగర్తపడుతూ, కమ్లామేనోన్ ఖాళీగా వదిలిపెట్టిన మంచంమీద కూర్చుంటూ కవరు తెరిచాడు సుబ్బారావు.

"జస్ట్ వన్ మినిట్! ఆ కుర్చీ తెచ్చుకుని కూర్చో. ఇదేం కాన్ఫిడెన్షియల్ కాదు. నీకంతా చెబుతాగా!"

లోపల ఒకటే ఒక కవరు ఉంది.

అంటే...?

'తను మూడు ఆంగ్ల దినపత్రికలకి అడ్వర్‌టైజ్‌మెంటు పంపిస్తే, ముక్కోటి ఆంధ్రులు -కాదు, అయిదు కోట్లుట ఆంధ్రుల జనాభా- అంతమంది చదివితే ఒక్కటా, తనని వివాహం చేసుకోడానికి ఇష్టపడి సిద్ధపడుతూ వచ్చిన కన్య దరఖాస్తు? నేనూ, నా స్థితీ ఒక్క కన్యని కంటె ఆకర్షించలేకపోయానా!' అని చిన్నబుచ్చుకున్నాడు సుబ్బారావు.

నాన్నగారు చెప్పిందీ నిజమేనేమో!

కలకత్తాలో కాపరం అనేసరికి కామేశ్వరరావుగారి ఇందిరా, వీరభద్రయ్యగారి గిరిజా ఇద్దరూ వద్దన్నారుట. అసలా పెళ్ళిళ్ల సుబ్రమణ్యశాస్త్రి గారు సంబంధాలు నేను చూడలేనండీ అన్నది కూడా ఇందుకేనట!

నిన్ననే మిగిలిన రెండు పత్రికలవాళ్లూ రాసిన ఉత్తరాలు వచ్చాయి మీ 'ఏడ్'కి జవాబుగా ఒక్క అప్లికేషనూ రానట్టు తెలియజేయడానికి చింతిస్తున్నాము అంటూనూ.

ఈ ఒకతె?

ఇది ఎవతె?

కమ్లామేనోన్ కళ్లల్లోకి బ్లాంక్‌గా చూశాడు సుబ్బారావు. చిలిపిగా నవ్వుతోంది. కొంపదీసి ఈ ఒక్క అప్లికేషనూ దీనిది కాదు గద!

మే గాడ్ ఫర్ బిడ్!

"కవరు విప్పు! ఏమిటలా తెల్లబోయి చూస్తావు?" అన్నట్టు కుతూహలం కళ్లల్లో కనబరుస్తూ, "ఏదీ ఇలా తే! నేను ఓపెన్ చెస్తాను!" అన్నట్టు చెయ్యి జాపింది కమ్లామేనోన్.

"ఉండుండు!"

విప్పి చూశాడు సుబ్బారావు.

స్థాణువైపోయాడు.

గదీ, మంచం, చేతిలో కవరూ, కమ్లామేనోన్, అన్నీ... అందరూ గిరగిరా తిరుగుతున్నాయి. తనూ తిరిగిపోతున్నాడు.

తనకు తెలివి తప్పిపోతున్నాది.

పైనున్న వంకా పడిపోతుంది తన మీద.

తనెంతో దుష్టుడు. చస్తాను! కుళ్లికుళ్లి చస్తాను... ఇప్పుడు తన అంత్యకాలం సమీపించింది. ఎంత ఘోరమైన పాపం!

ఈ అక్షరాలు ...

ఇది ఒక లేఖరూపం దాల్చిన మానవజాతి మరణశాసనం.

దీనికి తను పురోహితుడు.

ఇది మహాపాపం.

"అయ్యా,

"నా పేరు వసంత. మా నాన్నగారి పేరు కె.వీరభద్రరావు. నేను స్కూలు ఫైనలు పాసయిఉన్నాను. ఇందుతోపాటు నా ఫొటోను పంపినాను. నా వయస్సు ఇరవై నాలుగు సంవత్సరాలు. కట్నాలు ఇచ్చుకోలేక మావాళ్లు ఇన్నాళ్లవరకు నా పెళ్లి చెయ్యలేకపోయినారు. నేను కలకత్తాలో కాపరం చేయడానికి ఇష్టపడుతున్నాను. అక్కడ మా అన్నయ్య పెద్ద ఉద్యోగంలో ఉన్నాడు. మా అన్నయ్య చాలా మంచివాడు. నాకూ, మా చెల్లెలికీ పెళ్లిళ్లు కాలేదని తన పెళ్లి వాయిదా వేసుకుంటున్నాడు. కింద అతని ఎడ్రసు కూడా వ్రాసినాను. తమరు త్వరగా సంప్రదింపులు జరిపినట్లయితే మాకు నిరీక్షణ బాధ తప్పుతుంది.

"వై డోంట్యూ మేరీ మీ?

" కె. వసంత."

"ఎందుకలా వణికిపోతున్నావ్, సుబ్రావ్?" కమ్లామేనోన్ కూర్చుని అడిగింది.

జవాబు లేదు.

లేచి నిలబడి అడిగింది.

ఊహుఁ.

"ఏదో ఇమోషనల్ షాక్ వచ్చినట్టుంది. పూర్ ఫెలో. ఒళ్లంతా చెమటలు పోసేస్తున్నాయి!" ఫాన్ ఫుల్ స్పీడ్‌లో తిరిగేటట్లు ఆన్ చేసింది కమ్లామేనోన్.

"ఐ హేవ్ నో టియర్స్ టు షెడ్!"

"ఏమిటి, సుబ్రావ్?"

"నా పాపానికి నిష్కృతి లేదు!" అన్నాడు సుబ్బారావు కళ్లు తేలిగ్గా ఒత్తుకుంటూ. "వాళ్లకి నా మీద ఉండే సదభిప్రాయానికి నేను చేసే నిరవాకం ఇదా?"

"అసలేమిటుంది, సుబ్రావ్, అందులో? ఎందుకు నువ్వలా అయిపోతున్నావ్?"

చేతిలో ఫొటో, ఉత్తరం పరుపుమీద పడేశాడు సుబ్బారావు. "మా చెల్లెలు... అప్లికేషన్..." గొణుగుతూ రెండు చేతులూ మొహంమీద కప్పుకున్నాడు.

అప్లికేషన్లు ఇంగ్లీషులోనే ఉంటాయి.

కమ్లామేనోన్ జరిగిందేమిటో గ్రహించి, పరిస్థితిని అదుపులో ఉంచుకున్నట్టే కనపడింది కానీ సగం పైగా షాక్ తనూ తిన్నది.

ఈ ఉదంతంలోని అవమానం దేశకాల పరిస్థితులేవైనా సరేఎవరికైనా ఒక్కలాటిదే.

స్టవ్‌మీద నీళ్లు మరుగుతున్నాయి.

'పూర్ ఫెలో!' అనుకున్నాది కమ్లామేనోన్.

రెండు నిమిషాల్లో కాఫీ కప్పులతో ఇవతలికి వచ్చింది. సుబ్బారావు దిగాలుపడి ఉన్నాడు. కాఫీ అందుకునేటట్లు చెయ్యడమే కష్టమైపోయింది.

'నయం! నేనివాళ రాకపోతే ఏమై ఉండేదో!' అనుకుంది కమ్లామేనోన్. గ్రీక్ ట్రాజెడీలు ఆమె మనసులో వికారంగా కదలాడి భయంకరమైన ప్రమాదాల్ని ఊహించాయి.

"ఎంత కష్టం! ఎంత విషాదగాథ! ఎటువంటి షాక్స్ ఇస్తుంది మన సాంఘికవ్యవస్థ!" అని ఓదార్పు మాటలు చెప్పి అతని కష్టంలో పాలుపంచుకుంది కమ్లామేనోన్.

"వై డోంట్యూ మేరీ మీ?" అని ఈసారి సుబ్బారావు కమ్లామేనోన్ని అడిగాడు. ■


ప్రతి విషయంలో మీరు తీసికొనే నిర్ణయం సరైనదే.. అలాగే



జిన్‌సంగ్ కలిసిన ఫాంథర్ 69 క్యాప్సూల్స్ తీసికొని

సంతృప్తికరమైన దాంపత్య సుఖాన్ని మీ సొంతం చేసికోవచ్చు

ప్రపంచ ఆయుర్వేద చరిత్రలో ఎంతో విలువైనదిగా చెప్పబడిన కొరియాదేశపు జిన్‌సంగ్‌తో పాటు 690 మిల్లీ గ్రాముల వన మూలికలు మరియు భస్మములు వెంటనే ప్రభావం చూపగలిగేందుకై ఎక్స్‌ట్రాక్ట్స్ చేసి క్యాప్సూల్ రూపంలో ఇవ్వబడుచున్న ఫాంథర్ 69 మీకు సర్వవిధాల ఉపకరించి మీ సంసార సుఖానికి దోహదపడుతుంది. ఆయుర్వేదంలో దీనికి సాటి మరొకటి రాదనేందుకు ఎలాంటి సంశయం లేదు. మీకు ఉల్లాసాన్ని, ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని ఇవ్వగల జిన్‌సంగ్ కలసిఉన్న ఫాంథర్ 69 క్యాప్సూల్ తీసుకోండి.

ప్రభావం కనిపించనట్లయితే మీ సమస్యతోపాటు ఫాంథర్ 69 క్యాప్సూల్ మీరు ఎలా వాడారో కూడా వివరంగా వ్రాయండి. మేము మీకు ప్రత్యేక కోర్స్‌కూడా తెలియపరుస్తాము.

పంపిణీదారులు
ఆర్డెంట్ ఇంటర్నేషనల్
జింఖానాక్లబ్‌రోడ్, జ్యోతి కాలేజి ఎదుట, గాంధీనగర్, విజయవాడ-3.